# విజ్ఞాన్ ఫార్మసీ అధ్యాపకులకు అంతర్జాతీయ గుర్తింపు

పొన్నూరు, న్యూస్‌టుడే : విజ్ఞాన్ ఫార్మసీ అధ్యాపకులు అంతర్జాతీయ గుర్తింపు రావడం శుభసూచికమని విజ్ఞాన్ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు లావు శ్రీకృష్ణ దేవ రాయలు గురువారం వెల్లడించారు. ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.శ్రీనివాస బాబు, అధ్యాపకులు ఆర్. కార్తికేయన్, దేవ దాసులకు ఫైటో కెమిస్ట్రీలో స్టాన్ ఫర్డ్ రీసెర్చ్ అవార్డు 2015 లభించిందని చెప్పారు. అమెరికాకు చెందిన ప్రఖ్యాత సంస్థ ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ సౌండర్డ్స్ అండ్ రేటింగ్ తమ అధ్యాపకులను 2015వ సంవత్సర అత్యంత ప్రభావ శీల వృక్ష వైద్య రసాయన శాస్త్ర పరిశోధకులుగా గుర్తిస్తూ వారి అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపర్చిందని వివరించారు. వీరి పరిశోధన పత్రాలు పలు అంతర్జాతీయ, జాతీయ జనరల్స్‌లో ప్రచురితమయ్యాయని పేర్కొన్నారు. ఇటీవల రాసిన ఐసోలేషన్ అండ్ కేరక్టరైజేషన్ ఆఫ్ నార్ డై హైడ్రోడ్యూరెటిక ఏసిడ్ వ్యాసం ఫోటాన్ జర్నల్ అయిన ది జర్నల్ ఆఫ్ ఫైటో కెమిస్ట్రీ జర్నల్ ప్రచురితమైందని, ఇది అత్యంత అరుదైన విషయమని తెలిపారు. అధ్యాపకులు, ప్రిన్సిపల్‌ను విజ్ఞాన్ విద్యాసంస్థల అధ్యక్షుడు డాక్టర్ లావు రత్తయ్య, ఉపకులపతి డాక్టర్ సి.తంగరాజ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఇంజినీరింగ్ మేనేజ్‌మెంట్ డీన్ డాక్టర్ వల్లభనేని మధుసూదనరావు, రెక్టార్ డాక్టర్ బీ. రామ్మూర్తి తదితరులు అభినందించారు.



అధ్యాపకులతో లావు శ్రీకృష్ణ దేవరాయలు

**Eenadu - 08.01.2016**



ప్రిన్సిపాల్, సిబ్బందిని అభినందిస్తున్న విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల వైస్ చైర్మన్ శ్రీకృష్ణదేవరాయులు

# విజ్ఞాన్ ఫార్మసీ సిబ్బందికి అంతర్జాతీయ గుర్తింపు

చేబ్రోలు : విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల సిబ్బందికి అంతర్జాతీయ గుర్తింపు లభించిందని విజ్ఞాన్ విద్యా సంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయులు అన్నారు. వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో గురువారం ఫార్మసీ అధ్యాపకులకు అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా శ్రీకృష్ణదేవరాయులు మాట్లాడుతూ తమ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ పి.శ్రీనివాసబాబు, అధ్యాపకులు ఆర్.కార్తికేయన్, సీహెచ్ దేవదాసుకు ఫైటో కెమిస్ట్రీలో 'స్టాన్ ఫర్డ్ రీసెర్చి అవార్డు-2015' లభించిందని తెలిపారు. అమెరికాకు చెందిన ప్రఖ్యాత సంస్థ ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ స్టాండర్డ్స్ అండ్ రేటింగ్ తమ అధ్యాపకులను 2015వ సంవత్సర అత్యంత ప్రభావశీల వృక్ష వైద్య, వృక్ష రసాయన శాస్త్ర పరిశోధకులుగా గుర్తిస్తూ వారి అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచారని వివరించారు. ఎనిమిదేళ్లుగా తమ కళాశాలలో వీరు ఫైటో కెమిస్ట్రీ అనాలసిస్‌పై పలు పరిశోధనలు చేస్తున్నారని, ఇప్పటికే వీరి పరిశోధన పత్రాలు పలు అంతర్జాతీయ, జాతీయ జర్నల్స్‌లో ప్రచురితమైనట్లు తెలిపారు. పరిశోధకులు పి.శ్రీనివాసబాబు, కార్తికేయన్, దేవదాసును వీసీ సి.తంగరాజ్, రెక్టార్ బి.రామ్మూర్తి, డీన్ డీఈటీ వి.మధుసూదన రావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు అభినందించారు.

**Sakshi - 08.01.2016**